కర్నూలు । నంద్యాల
వార్త
6 మార్చి 2023 | సోమవారం | పేజీలు 4

# ప్రస్తుతం యువతకు వివాహాలు కావడం లేదు..!

**- పెళ్ళికాని ప్రసాద్‌లుగా మిగిలిపోతున్న యువత : టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి**



**చెట్నహళ్ళి(మంత్రాలయం), మార్చి 5, ప్రభాతవార్త:** ప్రస్తుత ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు లేకపోవడంతో వివాహం చేసుకోవడానికి ఎవ్వరూ అమ్మాయిని ఇవ్వడం లేదని తద్వారా యువకులు పెళ్ళికాని ప్రసాద్‌లుగా మిగిలిపోతున్నారని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చెట్నహళ్ళి, సూగూరు గ్రామాల్లో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13వ తారీఖున జరిగే రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థి అయిన భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికే మీ విలువైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల అబ్జర్వర్ కోళ్ళనాగేశ్వర్‌రావు, క్లస్టర్ ఇంఛార్జ్ ఎలారెడ్డితో కలిసి గ్రామాల్లోని పట్టభద్రుల ఇళ్ళకు వెళ్ళి ఓటును అభ్యర్థించారు. టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు నిరుద్యోగ భృతి తప్పకుండా ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ శాతాన్ని తగ్గిస్తామని తెలిపారు. తిక్కస్వామి గౌడ్, లక్ష్మయ్య, రవికుమార్, నాగ రాజు, నరసింహులు, భాస్కర్‌రెడ్డి, గోపాల్, రామకృష్ణ, సుజ్ఞానం, అమర్‌నాథ్‌రెడ్డి, మల్లికార్జున రెడ్డి, విజయరామిరెడ్డి, హనుమంతు, వగరూరు రామిరెడ్డి, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల.. సమరం..!

ఎమ్మెల్సీ ఎన్నికల వేడి బాగా రాసుకుంది. ఎక్కడ చూసినా ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రచారమే కనిపిస్తుంది. గెలుపు ఓటముల విషయం ఎలా ఉన్నా ఎవరికి వారు తామే గెలుస్తామన్న ధీమాతో ప్రచారం చేసుకుంటు న్నారు. అయితే ప్రచారం ఒక విధంగా ఉండగా క్రాస్ ఓటింగ్ యత్నాలు, బలబలాలు సమీకరణలు, ప్రలోభాల పర్వం మరో విధంగా ఉంది. వైకాపాకు ఓటరు సంఖ్యా బలం ఉందన్న విషయం తెలిసిందే. వైకాపా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు ఇతర పార్టీలు కృషి ముమ్మరం చేశాయి. ఇదిలా ఉండగా కొందరు అభ్యర్థులు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్న చర్చ జరుగుతుంది. పట్టపద్రుల ఎన్నికలలో ఓటరుకు రూ.5000 ఇచ్చేందుకు కొందరు అభ్యర్థులు సిద్ధపడుతున్నారన్న వాదన తెరపైకి వచ్చింది. కాగా ఉపాధ్యాయ ఓటర్లకు అంతకు మించిన మొత్తం ఇస్తారనే చర్చ మరోవైపు ఉంది. ఇక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు చాలా పెద్ద మొత్తంలో ఆశిస్తారు అన్న వాదన లేకపోలేదు. ఏది ఏమైనా స్థానిక సంస్థల కోట ఎమ్మెల్సీ ఎన్నికలు డబ్బుతో కూడుకున్నవి కాగా, ఉపాధ్యా య కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు గ్రూపు రాజకీయా లతో ముడిపడ్డాయి. ఇక గ్రాడ్యుయేట్ కోటా ఎన్నికలు పట్ట బద్రులను మెప్పించుకోవడంపై ఆధారపడి ఉన్నాయి.

• వివరాలు 2లో



- స్థానిక సంస్థల కోటాలో వైసీపీకి అవకాశం
- ఉపాధ్యాయు కోటాలో త్రిముఖ పోటీ
- పట్టభద్రులు ఎమ్మెల్సీ పోల్‌లో నాగరాజు ముందంజ
- హోరాహోరీ ప్రచారం

కర్నూలు, ప్రభాతవార్త :



# మల్లన్న చెంత కన్నడిగుల.. సంబరాలకు సన్నద్ధం..!



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి05, ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్న చెంత కన్నడిగుల సంబరాలకు సన్నద్ధం అవుతున్నట్లు శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న తెలిపారు. ఈ నెల 19 నుండి 23వ తేదివరకు జరుగు ఉగాది మహోత్స వాలకు కర్ణాటక, మహరాష్ట్రల నుండి తరలివచ్చే భక్తులకు అనువైన సౌకర్యాలను ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. నల్లమల్ల గుండా కాలిబాటన వచ్చే భక్తులకు వెంకటపురం, నాగలూటి, దామేర్ల కుంట, పెద్ద చెరువు, మఠంబావి, బీముని కొలను, కైలాసద్వారం, దారివెంట చలువ పందిళ్ళు, మంచినీటి సౌకర్యం, దాతలచే అన్నప్రసాద వితరణ, ఉచిత వైద్యశిబిరాలు, భక్తులకు అనువైన మంచి దర్శన ఏర్పాట్లు, తదితర ఏర్పాట్లను చేసేందుకు గాను ఇప్పటికే తమ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగిందని వివరించారు. ఉత్స వాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు జరిగే ఆయా కైంకర్యాలన్ని ఎలాంటి లోపం లెకుండా పరిపూర్ణంగా జరగాలని పూజాదికాలన్ని నిర్దేశించిబడిన సమాయానికంతా ప్రారంబిచడం జరుగుతుందని వివరించారు. క్యూలైన్లలో వేచివున్న భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారాన్ని అందజేసే విధంగా సిబ్బంది పనిచేయడం జరుగుతుందని చెప్పారు. మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలలో ఏర్పాట్లు చేసినట్లుగానే భక్తులు సేద తీరేందుకు ఉగాది మహోత్స వాలలో కూడా పలు చోట్ల చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వ్యాక్యనించారు. భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని అందుకు అనుగుణంగా నీటిసరఫరాకు అవసరమైన చర్యలను ప్రణాళికను రూపొందించి సాక్షిగణపతి, హఠకేశ్వరం, శిఖరేశ్వరం, మరియు కైలాసద్వారంతో పాటు క్షేత్రంలో భక్తులు బసచేసే పలు ప్రదేశాలకు కూడా ట్యాంకర్ల ద్వార మంచినీటి అందించడం జరుగుతుందని అదే విదంగా క్యూలైన్లలో కూడా నిరంతరం మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు..

2లో





# రంగల్ దర్వేసి ఖాద్రి తిరునాళ్ల మహోత్సవం..!

**- మతసామరస్యానికి ప్రతీక..**

మండలంలోని గని గ్రామ సమీపాన గల ఎర్రమల కొండలలో వెలిసిన శ్రీలక్ష్మి రంగనాయకస్వామి మరియు రంగల్‌దర్వేసి ఖాద్రి తిరునాళ్ల మహోత్సవం సోమవారంనాడు ప్రారంభమవుతుందని ఆలయ చైర్మన్ నల్లల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. తిరునాళ్లలో భాగంగా లక్ష్మి రంగనాయకస్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారంనాడు జరగనుందని ఆలయ పెద్దలు తెలిపారు. మండలంలో మతసామరస్యానికి ప్రతీకగా రంగల్ దర్వేశి ఖాద్రికి కులమతాలకు అతీతగా భక్తులు విచ్చేసి మొక్కులు చెల్లించుకుంటారు.

గడివేముల, ప్రభాతవార్త ;



**- తిరుణాలలో ప్రత్యేక కార్యక్రమాలు :** ఈనెల 6వ తేదీన సోమవారం రాత్రి గని గ్రామం నుంచి స్వామి వారిని మంగళవాయి ద్యాలతో పల్లకిలో గ్రామ పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించి కొండపైకి తీసుకొచ్చి స్వామివారికి గరుడ సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించను న్నారు. అలాగే ముస్లీం సోదరులు గని గ్రామం నుంచి రంగల్ దర్వేశిఖాద్రి స్వామి వారికి గంధం తీసుకెళ్లి దర్గా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

• వివరాలు 2లో

# మిస్ ఫైర్... గురి తప్పుతుందా..!

- ప్రభుత్వ టార్గెట్ నెరవేరుతుందా...
- విధుల పట్ల స్పష్టత రావాలి
- ఓడీల చాటున విధులకు డుమ్మా...
- అధికార బదలాయింపు జరగాలి
- అవినీతికి దూరంగా గ్రామ సచివాలయాలు



ఒక వ్యవస్థ ముందుకు వెళ్లాలంటే ఒక నాయకుడు లేదా ఒక అధికారి అవసరం. గ్రామ సచివాలయ వ్యవస్థతో అవినీతి అడ్డుకట్ట పడినా అధికార బదలాయింపు విధుల పట్ల స్పష్టత లేకపోవడంతో సీఎం జగన్ కలల టార్గెట్ నెరవేరుతుందా లేదా మిస్ ఫైర్‌లా గురి తప్పుతుందో వేచి చూడాలి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన కలకు రూపాన్ని ఇచ్చి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు అంకురార్పణకు నాంది పలికాడు. దీంతో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనతో పాటు గ్రామ వాలంటరీ వ్యవస్థతో మద్దతు దళారీతనానికి చెక్ పడి నేరుగా ప్రజలకు పథకాలు చేరువయ్యాయి. దీంతో అంతోఇంతో చాలా చోట్ల అవినీతికి అడ్డుకట్ట పడినట్లు అయ్యింది. దాదాపు 540 సర్వీసులు ప్రజలకు అందే లక్ష్యంతో ప్రభుత్వం ఈ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. గ్రామ సచివాలయాల్లో గ్రామ పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోతో పాటు డిజిటల్ అసిస్టెంట్, ఇంజనీర్ అసిస్టెంట్, అగ్రికల్చర్, వెటర్నరీ అసిస్టెంట్, హార్టికల్చర్, ఫిషరీస్, హెల్త్, మహిళా కానిస్టేబుల్, జూనియర్ లైన్‌మెన్, వెల్ఫేర్ అసిస్టెంట్లు తమ విధులు నిర్వహిస్తున్నారు. కాగా కోట్లు వెచ్చింది గ్రామ సచివాలయ, భరోసా కేంద్రం, హెల్త్ భవనాలను మూడు ఒకేచోట నిర్మాణాలు ఉండేవిధంగా రాష్ట్రం ప్రత్యేక చర్యలు తీసుకుంది. అయితే అధికారుల శాఖల మధ్య సమన్వయలోపం స్పష్టమైనటువంటి అధికారాలు లేకపోవడంతో సచివాలయ సిబ్బంది యొక్క సమయపాలన పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిని అరికట్టాలంటే వారి పరిధిలోనే పనులు పూర్తయ్యేలా అధికార బదిలీ జరగాలి. అలాగైతే ఉద్యోగుల్లో బాధ్యత అలవర్చుకుంటారని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**మిడుతూరు, మార్చి05, ప్రభాతవార్త ;** సచివాలయ సిబ్బందిలో సమయపాలన తేవడానికి జిల్లా కలెక్టర్ ఎంపీడీఓపై ఒత్తిడి పెంచడం ఆయయన పంచాయతీ కార్యదర్శి ఒత్తిడి పెంచి సచివాలయ సిబ్బంది చాలా చోట్ల వారి మాట వినే పరిస్థితి లేకపోవడంతో సిబ్బంది సచివాలయాల్లో ఉండరు అని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ప్రభుత్వం ఎఫ్ ఆర్ఎస్ ముఖ గుర్తింపు విధానం ప్రవేశపెట్టినా ఉదయం 95 శాతం హాజరు కన బడినా సాయంత్రానికి 75 శాతం తగ్గుతు న్నట్లు తెలుస్తుంది. దీనికి కారణం ఓడీలు అంటే ఆన్‌డ్యూటీ పేరుతో మధ్యాహ్నాం నుంచి బయటకు వెళ్లిపోవడమే. అలాగే దీనికి సంబంధిత సిబ్బంది అధికారులు వారిని వెనకేసుకొచ్చి సమర్థించడంతో సమస్య మరింత జటర్మవుతున్నట్లు తెలు స్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి అమలయ్యే పథకాలు నేరుగా ప్రజలకు అందడంతో సచివాలయం వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో కీలకంగా మారింది. అయితే పూర్తిస్థాయిలో అధికారం సచివాలయ వ్యవస్థకు లేకపోవ డంతో వారి పరి స్థితి కొంత ఆగమ్యగోచ రంగా మారి అది ప్రజలపై ప్రభావం చూపించే స్థాయికి చేరుకుంది. గ్రామ సచివాలయాలకు స్పష్టమైన అధికారాలు ఇచ్చి గ్రామీణ స్థాయిలో సచివాలయ అధికారులు మారుతూ విధులు నిర్వహిం చడం వంటివి చేపట్టాల్సిన అవసరం ఉంది. అప్పుడే జవాబు దారీతనం వస్తుంది. లేదంటే సీఎం జగన్ కలల మానస పుత్రిక అయిన గ్రామ సచివాలయవ్యవస్థ ప్రభావం భవిష్యత్‌లో గెలుపు, ఓటములపై చూపే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే చాలామంది అధికార పార్టీ నాయకులు సచివా లయ వ్యవస్థపై గుర్రుగా ఉన్నారు. కారణం వారి అధికార పెత్తన మంతా సచివాలయ వ్యవస్థ ప్రజలకు మరింత చేరువ కావాలంటే అధికార బదలాయింపు జరిగితేనే రాష్ట్ర ప్రభుత్వాలు అనుకున్న లక్ష్యం నెరవే రుతుంది. లేదంటే ఈ వ్యవస్థ రాష్ట్ర ప్రభు త్వ వ్యతిరేకులకు, ప్రతిపక్షాలకు ఆయుధంగా మారుతుంది.

# ఖాదర్‌లింగస్వామి దర్గాను.. దర్శించుకున్న జడ్జి

**- సాదరంగా ఆహ్వానించిన దర్గా పీఠాధిపతి**

**కౌతాళం, మార్చి05, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలోని జగద్గురు ఖాదర్‌లింగస్వామి దర్గాను ఆదోని జడ్జి పి.జె.సుధ ఆదివారం సందర్శించారు. దర్గా పీఠాధిపతి షాజద్ నషీన్‌ముతావల్లి హాజరత్ సయ్యద్‌షాహ్ మున్నాపాషా హుసేని చిస్తీ లింబద్ జగద్గురు జడ్జికి సాదరంగా స్వాగతం పలికారు. దర్గా యొక్క విశిష్టతను, చరిత్రను తెలుసుకున్నారు. దర్గా అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాల అందజేస్తామని చెప్పారు. జడ్జికి దర్గా విశిష్టతను తెలిపే పుస్తకాన్ని అందజేశారు.



# గొంతెండుతోంది..!

- తాగునీటి ఇక్కట్లు తీర్చండి..సారూ..!
- రోల్లపాడు తండాలో తాగునీటి కష్టాలు..
- గిరిజన గ్రామంలో తాగునీటి కోసం తప్పని అగచాట్లు..
- తాగునీరు కరువై అల్లాడుతున్న ప్రజలు, పశువులు..

**తుగ్గలి, మార్చి 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రోళ్లపాడు తండా గ్రామంలో తాగునీటి కోసం గ్రామప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆ గ్రామప్రజలు తెలిపారు. ఎండాకాలం రోజురోజుకు ఉష్ణోగ్రత పెరగడంతో కుళాయిలకు, బోరులకు తాగునీరు రాక తండాలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు 2నెలలుగా రోల్లపాడు తండా గ్రామంలో తాగునీటి సమస్య వెంటాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొళాయిలకు, బోర్లకు తాగునీటి కోసం తండాలోని ప్రజలు సమీప పంట పొలాల్లోకి వెళ్లి అక్కడి మోటార్ల ద్వారా పంటలకు వెళ్తున్న నీళ్లను బిందెలతో కాలినడకన తెచ్చుకుని కాలం వెల్లదీస్తున్నామని తాగటానికి నీరు లేక పిల్లలు, వృద్దులు, మహిళలు నానా అగచాట్లు పడుతున్నామన్నారు. కనీసం గ్రామంలో పశువులకు కూడా తాగడానికి నీరు లేక ఇబ్బందులు పడుతూ తల్లడిల్లి పోతున్నాయన్నారు. అధికారులు స్పందించి రోల్లపాడు తండా గ్రామంలో నెలకొన్న తాగు నీటి సమస్యను పరిష్కరించాలని ఆగ్రామ ప్రజలు అధికా రులను వేడుకుంటున్నారు.



# ఓటుకు నోటు కోసం.. ప్రైవేట్ ఉపాధ్యాయులపై ఒత్తిడి

- ఉపాధ్యాయులు ఓటుకు అమ్ముడుపోతున్న వైనం...
- ఉపాధ్యాయ సంఘాలు తలోదారి..
- ఓటరు స్లిప్పులతో నగదు రూ.6 వేలు..

ఇది సాధారణ ఎన్నికలు కాదు శాసన మండలి ఎన్నికలు అంటే మేధావుల సభకు సంబంధించిన ఎన్నికలు చదువుకొని విజ్ఞత కలిగి, సమాజ శ్రేయస్సు గురించి రేపటి పౌరుల గురించి అలోచించే ప్రత్యేకమైన ఎన్నికలు ఇలాంటి ఎన్నికల్లో ప్రలోభాలకు తొంగితే ఉపాధ్యాయ వర్గానికి నష్టం చేకూరుస్తుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఈరోజు తిన్నది రేపటికి అరిగిపోతుంది. ఈరోజు అయాచితంగా వచ్చిన సౌకర్యాలు రేపటికి కనుమరుగయ్యే అవకాశం ఉంది. ఆ తరువాత నీవు జీవించాల్సింది ఉపాధ్యాయుడుగానే. నీవు నీపక్క నడిచేది నీ రాజకీయపార్టీల నాయకులు కాదు సాటి ఉపాధ్యాయుడే అని గుర్తించుకోవాలని మేధావులు అభిప్రాయపడుతున్నారు.



**నంద్యాల విద్య, మార్చి 5, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు రంగం సిద్ధమయింది. ఈనెల 13వ తేదిన ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయులకుఅధికార పార్టీ నాయకులు రహస్య సమాలోచనలు ఏర్పాటు చేసి అదిష్టానం ఇచ్చిన అదేశాల మేరకు ఓట్లను కొనుగోలు చేసేందుకు రంగం సిద్దం చేశారు. ఇటీవల టూటౌన్ పోలీస్ పరిధిలో ఓ సంఘటన చర్చనీయాంశంగా మారింది. ఓ విశ్రాంత ఇంజనీర్ ఓటు కోసం అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు వెళ్లి అడగగా తిరస్కరించడంతో అతనిపై దాడికి సిద్ధమయ్యారు. అతను టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు చేయాలని పోలీసులను పట్టుబట్టారు. దీంతో స్థానిక నాయకులు రాజీ చర్చలు జరిపి ప్రస్తుతానికి సమస్యను జటిలం కాకుండా చూశారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల గంపగుత్తగా ఓట్ల కోసం యాజమాన్యాలతో కుమ్మకై విద్యాశాఖాధికారుల వత్తిడి మేరకు ఓట్లను వైసీపీ మద్దతు ఇస్తున్న అభ్యర్థికి వేయాలని హుకుంలు జారీచేశారు. ఫిబ్రవరి నెలలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో అధికార పార్టీ నాయకులు చర్చలు జరిపి మా అభ్యర్థిని గెలిపించాలని సూచించారు. ఓటరు స్లిప్పులను రాత్రిపూట పంచుతూ ఆ స్లిప్పులతో పాటు నగదు డబ్బులను ఇవ్వడం విశేషం. నంద్యాల జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు ఓటర్లను కొనుగోలు చేస్తే వారి పతనం వారే కోరుకున్నట్లే అని ఇది హేయమైన చర్య అని టిడిపి నాయకులు ఎవి సుబ్బారెడ్డి, సిపిఐ నాయకులు బాబాఫకృద్దిన్, సుబ్బరాయుడు, సిపిఎం నాయకులు రమేష్ తదితరులు పేర్కొన్నారు.

# ఈతకు వెళ్లి విద్యార్థి మృతి..



**బేతంచెర్ల, మార్చి5, ప్రభాతవార్త:** పట్టణంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న డి.ముర్తుజావలి(15) అనే విద్యార్థి ముచ్చట్లకు ఈతకు వెళ్లి నీటిలో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన డి.ఫాతిమా, డి.మాబాషాల పెద్ద కుమారుడైన ముర్తుజావలి ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం పాఠశాలకు సెలవుకావడంతో తోటి స్నేహితులతో కలిసి ముచ్చట్ల క్షేత్రంలోని నీటి గుండంలో ఈత కొట్టేందుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తూ నీటిగుండంలోని బురదలో చిక్కుకుని మృతి చెందాడు. ఇది గమనించిన తోటి మిత్రులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో ముర్తుజావలిని ప్రమాదం నుండి వెలికితీసేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరై విలపించారు.

## యువకుడు ఆత్మహత్య

**బేతంచెర్ల, మార్చి5, ప్రభాతవార్త:** పట్టణంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన మంగలి రాము(22)అనే యువకుడు ఆదివారం వాస్మాల్ తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన రాము మేనమామ వద్ద ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. అయితే ఆదివారం మధ్యాహ్నాం వాస్మాల్ తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న బంధుమిత్రులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సమరం..!

**తరువాయి..** ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికల ఈ విధంగా ఉన్నాయి వైసీపీ పార్టీ తరఫున ఎ.మధుసూదన్ బరిలో ఉన్నారు. ఆ తర్వాత టిడిపి అభ్యర్థులుగా మోహన్ రెడ్డి, భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి ఉన్నారు. మధుసూదన్ ప్రస్తుతం బోయ కార్పొరేషన్ చైర్మన్ కాగా, మిగిలిన ఇద్దరు అభ్యర్థులు సర్పంచులుగా ఉన్నారు. మధుసూదన్‌ను వైసిపి పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఇక ఇద్దరు అభ్యర్థులను టిడిపి నాయకులు బలపరిచారు. జిల్లాలో స్థానిక సంస్థల బలాబలాలు తీసుకుంటే తెలుగుదేశం పార్టీకి దాదాపు 90 ఓట్లు మాత్రమే ఉన్నాయి. వైసీపీకి 1050కి పైగా ఓట్లు ఉన్నాయి. అయితే ఈ స్థానిక సంస్థల బలాలను దృష్టిలో ఉంచుకుంటే వైసిపి గెలుపు తద్యం. మధుసూదన్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అవుతాడనడంలో సందేహం లేదనిపిస్తుంది. అయితే టిడిపి అభ్యర్థులను బరిలో దింపి ప్రచారం చేస్తూ ముందుకు సాగుతుందంటే ఇందులో ఉన్న మతలబు అర్థం అవుతుంది. తెలుగుదేశం పార్టీకి స్థానిక సంస్థల ఓటరు బలం లేకపోయినా వారు కేవలం వైకాపా ఓట్ల నుండి క్రాస్ ఓటింగ్ ఆశిస్తున్నారు. అదే కోణంలో వైకాపా అభ్యర్థులతో చర్చలు సైతం జరుపుతున్నారు. అయితే వైకాపా ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, వార్డు మెంబర్లు తమకు ఇప్పటివరకు నిధులు లేవు, తమకు ఎలాంటి గుర్తింపు లేదు అన్న అసంతృప్తిని ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలలో బహిర్గతర చేస్తున్నారు. దీంతో వారి అసంతృప్తి చెల్లార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీంతో అధిష్టానం సైతం స్థానిక సంస్థల నాయకులను శాంతించే విధంగా పావులు కదపాలని సూచించినట్లు సమాచారం. కాగా తెలుగుదేశం పార్టీ ఎంత క్రాస్ ఓటింగ్ చేసినా వెయ్యి ఓట్ల తేడాతో ఉన్నాం కావున గెలుపు మాదే అన్న ధీమా వైకాపాలో కనిపిస్తుంది. అయితే ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్లకు తాయిళాలు ఇచ్చే విధంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. అది కూడా రూ.వేలల్లో పెద్ద మొత్తమే ఉంటుందన్న చర్చ జరుగుతుంది.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విషయం రసపట్టుగా ఉంది. ఇందులో రామచంద్రారెడ్డి ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ రాష్ట్ర అధ్యక్షుడు కాగా, రాష్ట్ర ప్రధాన ఉపాధ్యాయ సంఘం మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి. పోరాటల నేత వంటేరు శ్రీనివాస్ రెడ్డిల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ఈ త్రిముఖ పోటీలో మొత్తం ఓటర్లు 28,650 మంది. హై స్కూల్ విభాగంలో 21,665 మంది. డిగ్రీ విభాగంలో 1124 మంది. జూనియర్ కళాశాలలో 1580 మంది. పాలిటెక్నిక్ కళాశాల విభాగంలో 620 మంది. ఐటిఐ విభాగంలో 257 మంది. ఇంజనీరింగ్ కళాశాలలో 1854 మంది ఇతర విభాగాల్లో 159 మంది ఓటర్లు ఉన్నారు. ముఖ్యంగా మూడు జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థల నుంచి 12 వేల మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు పొందారు ఈ నేపథ్యంలో రామచంద్రారెడ్డి ప్రైవేట్ పాఠశాలల్లో పట్టు కలిగి ఉన్నాడు. అంతేగాక ఆయనకు సొంతంగా విద్యాసంస్థలు ఉన్నాయి. దీంతో 1998లో ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్ సంఘంలో కీలక వ్యవహరించి దశలవారీగా ఎదిగి రెండు పర్యాయాలు ఆ సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయనకు ప్రైవేటు విద్యాసంస్థల్లో పట్టు ఉందని చెప్పనవసరం లేని పరిస్థితి ఉంది. ఇక నారాయణరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధానోపాధ్యాయ సంఘం మాజీ అధ్యక్షులు. ఆయనకు ప్రభుత్వ ఉపాధ్యాయ వర్గాలలో మంచి గుర్తింపు ఉంది. ఇక మూడో స్థానంలో ఉన్న వంటేరు శ్రీనివాసులరెడ్డి ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేయడంతో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన పోరాటంపై ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో మంచి గుర్తింపు ఉంది. ఇప్పటికీ ఆయన ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తూనే ఉన్నారు. ఈ ముగ్గురిలో గెలుపు ఎవరిది అన్నది అంచనాలకు అందడం లేదు. ఇక పట్టబద్రుల ఎన్నికల విషయానికొస్తే వైకాపా అభ్యర్థి వెన్నుపూస రవీంద్రారెడ్డి. ఇండిపెండెంట్ నాగరాజు యాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వెన్నుపూస అధికార పార్టీ అభ్యర్థి కావడంతో ఆ పార్టీ బలం ఉంది. కాంగ్రెస్ పార్టీ జనసేన పార్టీలు నాగారాజుకు మద్దతు ఇస్తున్నాయి. దీంతో ఇతరులతో పోల్చితే ఆ ఇద్దరు ముందంజలో ఉన్నారన్న చర్చ జరుగుతోంది. అదే క్రమంలో పట్టభద్రుల కోటాలో పలువురు చాలామంది పోటీపడుతుండగా కొందరు కొన్ని కొన్ని ప్రాంతాలకే పరిమితమవుతున్నారన్న వాదన ఉంది. కొందరు మాత్రం పశ్చిమ రాయలసీమ జిల్లాలు కలియ తిరుగుతూ ప్రచారం చేసుకుంటున్నారు. మొత్తానికి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం బాగా పుంజుకుంది. ఇక పోలింగ్ దగ్గర పడేకొద్దీ ఆయా నాయకుల ప్రయత్నాలలో భిన్న కోణాలు కనిపించే అవకాశం ఉంది

## వెన్నపూసల రవీంద్రరెడ్డిని గెలిపించండి



**హాలహర్వి,మార్చి 5,ప్రభాతవార్త :** త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డిని గెలిపించాలని చింతకుంట సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు,వైసిపి నాయకులు తిప్పారెడ్డి,కర్లలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అర్థగేరి గ్రామంలో వైసిపి పట్టభద్రుల అభ్యర్థి వెన్నపూసల రవీంద్రరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందచేసి వైసిపి అభ్యర్థి వెన్నపూసల రవీంద్రరెడ్డిని గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెన్నపూసల రవీంద్రరెడ్డిని గెలిపిస్తే అన్నివిధాల అభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు. వైసిపి ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాలకు సంక్షేమం కోసం అమ్మఒడి,రైతుభరోసా తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కావున ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

## రంగల్ దర్వేసి ఖాద్రి తిరునాళ్ల మహోత్సవం

**తరువాయి..** 8వ తేదీ బుధవారం రంగల్‌దర్వేసి ఖాద్రికి కిస్తీలు జరపున్నునరు. అలాగే ఆర్యవైశ్య సోదరులు అన్నదాన సత్రం ఏర్పాటుచేసి స్వామివారి సన్నిధికి వేచ్చేసిన భక్తులకు అందరికీ ఉచిత అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు మంచాలకట్ట ఆర్యవైశ్య సోదరులు రమణయ్య, రవి తెలిపారు. యాగంటీశ్వరస్వామి నిత్యాన్నదాన సంస్థ అధ్యక్షులు ఉమామహేశ్వరమ్మ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలెఇపారు. అలాగే తిరునాళ్ల సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీ బుధవారంనాడు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ నల్లల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పాణ్యం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ బి.టి. వెంకటసుబ్బయ్య ఆద్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుణాల సందర్భంగా ఏపీఎస్‌ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

**– ఆలయ చరిత్ర :** లక్ష్మీరంగనాయక స్వామి మరియు రంగల్‌దర్వేశి ఇద్దరు మంచి స్నేహితులని, వారిలో రంగనాయకస్వామి అడవుల వెంట తిరుగుతూ ఉండేవాడని, రంగల్‌దర్వేశిస్వామి గుర్రపుస్వారీ చేసేవారని, వీరిద్దరూ గొర్రెల మంద వద్దకు చేరి ప్రతిరోజూ పాలు తాగి వెళ్లేవారు అని, ఒకరోజు గొర్రెలు కాసే వ్యక్తి పాలు పితకడానికి వెళ్లగా పాలు రాకపోవడం గమనించారు. మరుసటి రోజు రాత్రి గొర్రెలు కాసే వ్యక్తి పడుకున్నట్లు నటిస్తుండగా రంగల్‌దర్వేశి మరియు రంగనాయకస్వామి ఇద్దరు పాలు తాగడానికి వెళ్లగా గమనించిన గొర్రెల కాపరి వారిద్దరినీ వెంబడించగా రంగల్‌దర్వేసి కొండ కింద కూర్చుండి పోగా అక్కడ శిలగా మారి, రంగనాయకస్వామి వారు కొండపైన గుహలోకి వెళ్లగా గొర్రెల కాపరి లక్ష్మీరంగనాయకస్వామి పైకి గొడ్డలి విసిరి వేయగా స్వామివారు గుహ మధ్యలో శిలగా ఏర్పడి భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగిందని స్థానికుల ద్వారా స్థల పురాణం చెబుతోంది.

## మల్లన్న చెంత కన్నడిగుల.. సంబరాలకు సన్నద్ధం..!

**తరువాయి..** భక్తులకు సేవలందించేందుకు కర్ణాటక,మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛందసేవకుల సహకారాన్ని తీసుకోవడం జరుగుతుందని పేర్కన్నారు.శ్రీశైలక్షేత్ర పరిధిలో పలుచోట్ల భక్తులకు అన్నదానం చేసే దాతలకు దేవస్థానం నుండి అవసరమైన సహయ సహకారాలను అందించడం జరుగుతుందని చెప్పారు.భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని శ్రీశైలమంతటా పలు ఆరుబయలు ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాట్లు వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో తాత్కలిక లైటింగును ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.లక్షాలాది సంఖ్యాలో భక్తులు వస్తున్న కారణంగా అవసరానికి సరిపడ మేరకు దేవస్థానం వైద్యశాలలో అవసరమైన మేరకు ఔషదాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని చెప్పారు.పారిశుద్ధ్య నిర్వహణకుగాను కార్యచరణ ప్రణాళిక రూపొందించి ఆ దిశలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కన్నారు.భక్తులకు సమాచారాన్ని తెలియజేసేందుకు అవసరమైన అన్ని చోట్ల కూడా కన్నడబాషలో విస్తృతంగా సూచికబోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఉత్సవాలలో భక్తులను అలరింపజేసేందుకు కన్నడ భక్తి సంగీతవిభావరి,కన్నడ ప్రవచనాలు,భక్తినాటకాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్థమై నందిసర్కిల్,కల్యాణకట్ట, పాతళగంగమెట్లమార్గం, సాక్షిగణపతి,హేమారెడ్డి మల్లమ్మ మందిరం,యజ్ఞవాటిక,దేవస్థానం వైద్యశాల మొదలైన చోట్ల తాత్కలిక సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు.ఉత్సవాలలో భద్రత పరమైన అంశాలపై కర్ణాటక ప్రభుత్వం సకారంతో పోలిస్ బలగాలను ఎక్కువ మంది విధులను నిర్వర్తించేందుకు అవకాశం కల్పించేందుకు సహకారం కొరడం జరుగుతుందని అన్నారు.అదే విధంగా నంధ్యాల జిల్లా యంత్రాంగం,స్థానిక యంత్రాగం సహకారం,సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని విదాలుగా సహకారం తీసుకోవడం జరుగుతుందని వ్యాక్యనించారు.ఉగాది మహోత్సవాలకు తరలివచ్చే భక్తులందరు శ్రీస్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులవుతూ దేవస్థానంకు సహకరించాలని చెప్పారు.

## పట్టభద్రులతో సమావేశమైన మీసాల ప్రేమ్‌కుమార్



**కర్నూలు రూరల్,మార్చి 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని సూదిరెడ్డిపల్లె గ్రామంలో బిజెపి కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్ ఆదివారం పట్టభద్రులతో సమావేశం నిర్వహించి ప్రచారం చేపట్టారు. ఈ సమావేశంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకి నమూనా బ్యాలెట్ పత్రంలో క్రమసంఖ్య 2లో మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు నగరానికి 6,7కి.మీల దూరం ఉన్నటువంటి గ్రామాలకు రోడ్డు వేయలేని పరిస్థితుల్లో ఉన్నారని బిజెపి ప్రభుత్వం కర్నూలు జిల్లాకు రూ.125కోట్ల వ్యయంతో నందికొట్కూరు, ఆత్మకూరు,దోర్నాల జాతీయ రహదారి అభివృద్ధి చేస్తుందని తెలిపారు. దేశ, రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమన్నారు. కావున బిజెపి అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సద్దల మధుకిషోర్,మండల కోశాధికారి వడ్ల దుర్గప్రసాద్,మండల ఉపాధ్యక్షుడు రాముడు,యువ మోర్చ కర్నూలు మండల అధ్యక్షుడు భూపన మధు, ఓబిసి మోర్చ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్,మండల సభ్యులు శివ,అయ్యప్పస్వామి, మునిస్వామి,శీను,వెంకటేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయంలో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం ఎలా చేస్తారు..?

– తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి



**పెద్దకడుబూరు,మార్చి 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని దొడ్డిమేకల,మురవని గ్రామాల్లోని సచివాలయాల్లో వైసిపి ముఖ్య నాయకులు మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి,పురుషోత్తంరెడ్డి తదితరులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఎలా నిర్వహిస్తారని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మీరు నిరుద్యోగులకు ఏమి చేసింది లేదని మీరు గ్రామాల్లోకి వెళ్లి గ్రాడ్యుయేట్ అయిన యువకులను వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేయాలని గ్రామంలో ఉన్న యువకులకు తెలియజేశారని అయితే దీనిలో ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే మీకు ఎక్కడ ప్రచారం చేయడానికి చోటే లేదా ఎంత అధికార ప్రతినిధులు అయితే మీరు గ్రామ సచివాలయంలో ప్రచారం చేస్తారా అని ఆరోపించారు. ఏదేమైనపట్టికీ మీ ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పే సమయం మరికొన్ని రోజుల్లో ఉందని అలాగే మీ నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగులకు చేసిందేమీ లేదని రాబోయే రోజుల్లో వైసిపి జెండా కూలిపోవడం జరుగుతుందని తెలిపారు.

## పుష్పగిరి వారి ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

– నేత్ర ఆప్టికల్స్ నాగరాజు



**హొళగుంద,మార్చి 5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక బస్టాండ్ వద్ద పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆద్వర్యంలో నేత్ర ఆప్టికల్స్ వారి సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని నేత్ర ఆప్టికల్స్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 72మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని వీరిలో 35మందికి కడప పుష్పగిరి కంటి ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నట్లు తెలిపారు. 35మందిని నేడు బస్సు ద్వారా కడపలోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి పంపిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ఆపరేషన్ అవసరమై కడపకు వెళ్లే వారు ఆధార్,ఆరోగ్య శ్రీ కార్డు తమ వెంట తీసుకెళ్లాలన్నారు. చిన్నపిల్లలు,వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై నిఘా

**హాలహర్వి,మార్చి 5,ప్రభాతవార్త :** మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారించామని ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని చింతకుంట,గూళ్యం గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లోని సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఈ నెల జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా కర్ణాటక మద్యం,పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉల్చాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**కర్నూలు రూరల్,మార్చి 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలో మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ ఆద్వర్యంలో గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ అధ్యక్షతన మాజీ మండల ఉపాధ్యక్షుడు డి వాసు ముఖ్యఅతిథిగా పాల్గొని అమీలియో హాస్పిటల్ వైద్య సిబ్బందితో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ విద్యాసాగర్, మాజీ మండల ఉపాధ్యక్షుడు వాసులు మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందువలన గ్రామంలో చిన్న పిల్లలు మరియు వృద్దులు ఎండవేడిమి తట్టుకోలేక అతిసార వ్యాధులతో రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి తాగునీటిని వడబోసుకుని తాగాలని వారన్నారు. ఈ వైద్య శిబిరంలో బిపి,షుగర్,గుండె జబ్బు,ఊపిరితిత్తుల సమస్యలు,మూత్రపిండ వ్యాధి సమస్యలతో భాదపడుతున్న వారికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.

## మాలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**హొళగుంద,మార్చి 5,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మధ్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి, మల్లికార్జున స్వాములు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు ప్రతిమెట్టుకు బండారు అంటిస్తూ,టెంకాయ కొడుతూ,పూలు పెడుతూ,కర్పూరం అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడికి సన్మానం



**పత్తికొండ,మార్చి 5,ప్రభాతవార్త :** బదిలీపై కౌతాళంకు వెళ్తున్న ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు బీరప్పను ఆదివారం అగ్రహారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అగ్రహారం గ్రామంలో బీరప్ప స్వామి గుడి నందు సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హెచ్‌ఎం బీరప్పకు శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఆయన ఎక్కడున్నా మంచి పేరు సంపాదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంకు హనుమంతు,కనకం పులికొండ, ములుగుందం రామాంజనేయులు,ఆస్పరి నర్సప్ప,బొరుసు రంగన్న,మునిస్వామి,విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆది జగద్గురు రేణుకాచార్యుల జయంతి



**హొళగుంద,మార్చి 5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో శ్రీ ఉరవకొండ స్వామి మఠంలో వీరశైవ లింగాయితీల ఆద్వర్యంలో ఆది జగద్గురు రేణుకాచార్యుల జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయతీలు మాట్లాడుతూ కలియుగంలో వీరశైవ స్వామి భోదించడానికి వచ్చిన ఐదుగురు ఆచార్యులలో రేణుకాచార్యులు ఒకరన్నారు. సోమేశ్వర లింగం నుండి లింగోద్భవం చెంది పరమశివుడి ఆనతి మేరకు ఈ భూమండలం పైన శక్తి విశిష్ట దైవత్వాన్ని స్థాపించిన మహానీయుడన్నారు. అదేవిధంగా పంచపీఠాధిపతులు ఆశీస్సులతో ప్రతిఒక్కరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ బంధుబాంధవులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా సాగిన అంతర్‌రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు



**దేవనకొండ,మార్చి 5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో మూగితాత ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకుని దేవనకొండ వాలీబాల్ అసోసియేషన్ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన అంతర్‌రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు రెండవరోజు ఆదివారం రసవత్తరంగా సాగాయి. మంగళూరు-కర్నూలు,బసాపురం రాజు-వీరేష్ కిట్టు-దస్తగిరి టీంల మధ్య పోటీలు హోరాహోరీగా సాగాయి. వాలీబాల్ టోర్నమెంట్ రాత్రి వరకు కొనసాగడంతో సోమవారం ఫలితాలు వెలువడతాయని కమిటీసభ్యులు తెలిపారు. వాలీబాల్ పోటీలను తిలకించడానికి యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం రోజు కుట్టుమిషన్ శిక్షణ ప్రారంభం

**మద్దికెర,మార్చి 5,ప్రభాతవార్త :** మహిళా దినోత్సవం రోజు కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు పోచిమిరెడ్డి సేవాదళ్ సభ్యుడు బాలచంద్ర ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన మద్దికెరలో పోచిమిరెడ్డి సేవాదళ్ ఆద్వర్యంలో మద్దికెర మండలంలో మహిళలకు మహిళా దినోత్సవం రోజు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించి తరువాత అందులో మంచి నైపుణ్యం సంపాదించిన వారికి కుట్టుమిషన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రాష్ట్రంలో మాదిగలకు రక్షణ కరువు

- మాదిగలకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలి
- ఎమ్మార్పీఎస్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ



**తుగ్గలి,మార్చి 5,ప్రభాతవార్త :** రాష్ట్రంలో మాదిగలకు రక్షణ కరువైందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అధికార పార్టీ అగ్రకులానికి చెందిన వారు చిత్తూరు పట్టణం నందు నివాసముంటున్న కోడిగుట్ట గ్రామానికి చెందిన మాదిగ వెంకటేష్‌ను ఫిబ్రవరి 26న తన పొలంలో పని ముగించుకుని వస్తుండగా చౌటపల్లి సచివాలయం దగ్గర కాపుకాసి రాడ్లు,కట్టెలతో కొట్టి హత్య చేయాలని ఉద్దేశపూర్వకంగా అతనిని విచక్షణ రహితంగా దాడి చేసి రక్తగాయాలు చేసి నేరపూరితమైన కుట్రకు పాల్పడ్డారు. ఘటన విషయమై వెంకటేష్ బంధువులు తెలుసుకుని దాడి జరిగిన ప్రాంతానికి వచ్చిన వారిపై కూడా వారు విచక్షణ రహితంగా వారిపై కూడా దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో స్పృహ కోల్పోయి పడిపోయిన వారిని చనిపోయారని వదిలి వెళ్లిపోయారని కొద్దిసేపటికి గాయపడిన వారు చేరుకుని తమ బంధువులకు జరిగిన ఘటన గురించి సమాచారం ఇచ్చి బంధువుల ద్వారా చిత్తూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో చికిత్స కొరకు అడ్మిన్ అయ్యారని అయినప్పటికీ ఆసుపత్రిలోని వైద్యులు రాజకీయ ఒత్తిళ్లకు లోనై గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించకుండ న్యాచురల్‌గా పెయిన్ కిల్లర్ ఇంజక్షన్ ఇచ్చి డిశ్చార్జ్ చేయడం జరిగిందని వారు నొప్పులు భరించలేక ఇబ్బంది పడుతూ మెరుగైన వైద్యం కోసం తమిళనాడులోని వేలూరు నార్వి హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారన్నారు. అక్కడ డాక్టర్లు మెరుగైన వైద్యం అందించారన్నారు. దాడిలో వెంకటేష్‌కు ఒక కాలు విరిగిందని అలాగే కొంతమందికి పక్కటి ఎముకలు,తలపై గాయాలయ్యాయని మాదిగలపై దాడి చేసిన అగ్రకులానికి చెందిన వారిపై పోలీసులు తూతూమంత్రంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి నిర్లక్ష్యం చేయడం భావ్యం కాదన్నారు. హత్య చేయాలని కుట్ర పన్నిన నింధితులపై 307సెక్షన్ నమోదు చేసి రిమాండ్‌కు పంపకుండ దాడిలో గాయపడిన వారిపై సెక్షన్ 324,306లు పెట్టి నింధితులను కాపాడే యత్నం పోలీసులు చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా తక్షణమే పోలీసులు మాదిగ వెంకటేష్‌పై దాడి చేసిన నింధితులపై కేసు నమోదు చేసి భాదితులకు అండగా ఉండి న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున చిత్తూరు కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ఆందోళనలు చేపట్టి భాదితులకు న్యాయం జరిగేంతవరకు అండగా ఉండి పోరాడుతామని హెచ్చరించారు.

## వైభవంగా మూగితాత ఉరుసు ఉత్సవాలు



**దేవనకొండ,మార్చి 5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో కొలువైన దిగంబర దివానే మూగితాత ఉరుసు ఉత్సవాలు ఆదివారం దర్గా కమిటీ ఆద్వర్యంలో వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ,టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్,సీనియర్ నాయకులు ఈదుల దేవరబండ సుభాన్,బడిగింజల రంగన్నలు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ జన్మదిన వేడుకలు టిడిపి కార్యాలయంలో కోట్ల సుజాతమ్మ,నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామారావు నాయుడు,జనార్థన్‌రెడ్డి,మలకన్న,మల్లికార్జునగౌడ్, రాజయ్య,మల్లయ్య, బండ్లయ్య, వెంకటస్వామిగౌడ్,ఆకుల వీరేష్,నాగేష్,గిడ్డయ్య గౌడ్,రాజాసాహెబ్ పాల్గొన్నారు. ఉత్సవాలను తిలకించడానికి అనంతపురం, కర్నూలు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ముడుపులు,కానుకలు సమర్పించుకున్నారు. స్థానిక ఎస్ఐ భూపాలుడు ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఆరోగ్యం పట్ల ఎవ్వరు నిర్లక్ష్యం చేయొద్దు..

– డాక్టర్ ఇర్ఫాన్,ఎంబిబిఎస్,ఎండి(పిఈడి), డాక్టర్ అమీనా,ఎంబిబిఎస్, ఎంఎస్,డిఎన్‌బి(ఓబిజి)



**హొళగుంద,మార్చి 5,ప్రభాతవార్త :** ఆరోగ్యం పట్ల ఎవ్వరు కూడా నిర్లక్ష్యం చేయొద్దని డాక్టర్ ఇర్ఫాన్,ఎంబిబిఎస్,ఎండి(పిఈడి), డాక్టర్ అమీనా,ఎంబిబిఎస్, ఎంఎస్,డిఎన్‌బి(ఓబిజి)లు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన హొళగుందలో స్థానిక తేరుబజార్‌లో జమాతే అహ్లే హదీష్ మరియు హొళగుంద ప్రజల ఆద్వర్యంలో న్యూలైఫ్ పిల్లల,మహిళా వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఇర్ఫాన్,అమీనాలు మాట్లాడుతూ దాదాపు 300మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించామన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలన్నారు. అలాగే గర్భిణిస్త్రీలు,బాలింతలు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండాలని సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకుంటే ఎలాంటి రోగాలు రావన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తనయుడు ఈసా,మండల కన్వీనర్ షఫీవుల్లా, మౌలానా,షమీవుల్లా,జమాతే అహ్లే హదీష్ పెద్దలు అజీం,రఫిక్‌సాబ్,హామీద్, అమీన్,అబ్దుల్ రషీద్,యువకులు పాల్గొన్నారు.

## ఓటరు సహాయకుల కొరకు దరఖాస్తు

**మద్దికెర,మార్చి 5,ప్రభాతవార్త :** మండలంలో స్థానిక సంస్థల నియోజకవర్గానికి చెందిన ఓటర్లు 13వ తేదీ ఉదయం 8గంటల నుండి సాయంకాలం 4గంటల మధ్య సంబంధిత పోలింగ్ కేంద్రం నందు వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపిడిఓ నరసింహమూర్తి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రం నందు ఓటరు తన ఓటు వేయుటకుగాను సహాయకులుగా ఎవరిని అనుమతించబడదని ఒకవేళ ఓటరు అంధులై గాని,నిరక్షరాసులై గాని లేదా బలహీనులైగాని ఉంటే తాను ఓటు వేయుటకు సహాయకుని అవసరం కావలెనని కోరుకున్న యడల అట్టివారికి ఓటరు తగిన ఆధారములతో తాను ఓటు వేయుటకు సహాయకుని కొరకు దరఖాస్తును ఈ నెల 19న ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల మధ్య రిటర్నింగ్ అధికారి కర్నూలు స్థానిక సంస్థల నియోజకవర్గం మరియు జాయింట్ కలెక్టర్,కర్నూలు వారి కార్యాలయం నందు స్వయంగా,వ్యక్తిగతంగా సమర్పించాలని తెలిపారు.

## మైనర్ బాలికల అదృశ్యం



**నంద్యాల క్రైం, మార్చి 5, ప్రభాతవార్త:** పట్టణంలోని బొగ్గులైన్ వీధికి చెందిన శోభన, గౌసియా బేగం అనే ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యమయినట్లు త్రీటౌన్ సిఐ నరసింహులు తెలిపారు. వీరిద్దరు గర్ల్స్ హైస్కూల్‌లో విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలకు వెళ్తున్నామని ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. సాయంత్రం వరకు పాఠశాల నుంచి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర అందోళనచెంది త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఏవరికైనా ఎక్కడైనా బాలికలు కనబడితే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సిఐ 9121101088కు సమాచారం ఇవ్వాలని సిఐ తెలిపారు.

## ఆత్మకూర్ సబ్‌డివిజన్ పరిధిలో ముగిసిన వాహనాల వేలాలు



**వెలుగోడు, మార్చి 5, ప్రభాతవార్త:** ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో వివిధ మద్యం కేసులలో పట్టుబడిన వాహనాలకు వెలుగోడు పోలీసు స్టేషన్ ఆవరణంలో ఆదివారం వేలం పాటలను నిర్వహించారు. ఆత్మకూరు సి.ఐ. సుబ్రమణ్యం, ఎస్సై క్రిష్ణమూర్తి, వెలుగోడు ఎస్సై జగన్‌మోహన్, నందికొట్కూరు ఎస్సై ఎన్.వి.రమణ ఆధ్వర్యంలో 26 వాహనాలు2 కార్లు, 5 ఆటోలు, 1 బోలోరా, 18 ద్విచక్రవాహనాలకుగాను 1 ఆటో, 1 బైక్ వేలంలో అమ్ముడు పోలదని వేలంలో అమ్ముడ పోయిన వాటికి రూ.6,78,300లు రావడం జరిగిందని వారు తెలిపారు. వేలం నందు దాదాపు 100 మంది పాల్గొన్నట్లుగా పోలీసులు తెలిపారు.

## నల్లమల ఘాట్‌రోడ్డులో లారీ బోల్తా



**నంద్యాల, మార్చి 5, ప్రభాతవార్త :** నంద్యాల -గిద్దలూరు జాతీయ రహదారిలో సిమెంటులోడ్‌తో వెళ్తున్నలారీ బోల్తాపడడంతో ఐదు గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గిద్దలూరు నుంచి నంద్యాలకు సిమెంటులోడ్‌తో వస్తున్న లారీ పచ్చర్ల సమీపంలో లారీబోల్తాపడింది. ఈసంఘటనతో లారీలో ఉన్న సిమెంటు బస్తాలన్ని రోడ్డుపై చెల్లాచెదురుగా పడివున్నాయి. దీంతో ట్రాఫిక్ స్థంభించిపోయింది. ఏవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.ఈప్రాంతంలో నెలకు 4 సార్లు ప్రమాదాలు జరుగుతునాన్నయి. ఈప్రమాదాలు జరుగుతున్నప్పటికి అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విశేషం. కనీసం ప్రమాదసూచిక బోర్డులైన ఏర్పాటు ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## నంద్యాల గ్రంధాలయానికి పింగళి సూరన గ్రంధాలయంగా మార్పు



**నంద్యాల, మార్చి 5, ప్రభాతవార్త:** నంద్యాలపట్టణంలోని పద్మావతీనగర్‌లో ఉన్న నంద్యాలశాఖ గ్రంధాలయానికి పింగళి సూరన స్మారకశాఖ గ్రంధాలయంగా మార్పుచేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది, ఈమేరకు ఆదివారం గ్రంధాలయ అధికారిగా వ్యవహరిస్తున్న శ్రీధర్ నూతన బోర్డును ఏర్పాటు చేశారు. నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన సూరన సారస్వత సంఘం ఆధ్వర్యంలో పింగళి సూరన పేరుపెట్టాలని నంద్యాల పార్లమెంటు సభ్యుడు పోచా బ్రహ్మానందరెడ్డిని, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని కోరారు. వీరి చేసిన సిఫారసుల మేరకు గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రభోష్, కార్యదర్శి ప్రకాష్‌లు ఉత్తర్వులు జారీచేశారు. జిల్లా కేంద్రమైన నంద్యాల్లో అష్టదిగ్గజాలలో ఒక మహాకవి అయిన పింగళి సూరన పేరుతో నంద్యాల గ్రంధాలయానికి నామకరణ ప్రక్రియ చేయడం చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డా.గెలివి సహదేవుడు, మాతృబాష పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.దివి హైగ్రీవాచారి, విశ్రాంత శాస్త్రవేత్త డా.రవీంధ్రనాద్, కళారాధన సంస్థ ప్రధాన కార్యదర్శి, ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.రవికృష్ణ, సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, తెలుగు పండితులు అన్నెం శ్రీనివాసరెడ్డి, నీలకంఠమాచారి, శేషఫణిలు గ్రంధాలయంలో జరుగుతున్న కార్యక్రమాలపై వివరించారు. పుస్తక బాండాగారంగా వెలసిన ఈగ్రంధాలయంలో నూతన పుస్తకాలతో నిరుద్యోగులు కష్టపడి చదివి మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాఠకులు పాల్గొన్నారు.

## రైతుల ముంగిట నాణ్యమైన వైద్యం

**పగిడ్యాల, మార్చి 5, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ సంచార అరోగ్య పశువైద్యసేవ అందించేందుకు రైతుల ముంగిట నాణ్యమైన పశువైద్యం అందించడం జరుగుతుందనీ వెటర్నిఅసిస్టెంట్ కేజియా అన్నారు. పగిడ్యాల మండలం గణపురంలో ఈశ్వరమ్మ గేదెకు పొదుగుకు సంబంధించిన వ్యాధి గురించి కాల్‌చేయడంతో సంచార పశువైద్యశాల వాహనంలో వెళ్లి అసిస్టెంట్ కేజియా గేదెకు చికిత్స చేశారు. ఈ కార్యక్రమా సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్ధులను గెలిపించుకుని జగనన్నకు కానుకగా ఇద్దాం

### - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, మార్చి5, ప్రభాతవార్త:** ఈనెల 13వ తేదిన జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు ఉమ్మడి కర్నూలు జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ జెడ్పీటీసీ, ఎంపీటీసీ ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లా వైఎస్సార్‌సీపీ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, అవుకు మండల జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి, అవుకు మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రారెడ్డి, కర్నూలు 41వ వార్డు కార్పొరేటర్ శ్వేతారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 13వ తేదిన ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఆదివారం బనగానపల్లె నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు అందరు తమకు కేటాయించిన పోలింగ్ బూత్‌లలో వారికి ఓటు వేసి వైసీపీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునివ్వడం జరిగింది. స్థానిక ఎంపిటీసీ, జెడ్పీటీసీలో కొలిమిగుండ్ల, సంజామల మండల ప్రజాప్రతినిధులు నంద్యాలలో బనగానపల్లె, కోవెలకుంట్ల, అవుకు మండల ప్రజాప్రతినిధులు డోన్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. స్థానిక సంస్థల ఉమ్మడి జిల్లాల వైసీపీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ తన మీద ఎంతో నమ్మకంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని జిల్లాలో మొట్టమొదటిగా బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని అందులో భాగంగానే నియోజకవర్గంలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులను కలిసి తనకు ఓటువేయాలని అభ్యర్థించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ మన ఉమ్మడి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన డాక్టర్ మధుసూదన్‌ను అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని ,అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ రామచంద్రారెడ్డిలను నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పట్టభద్రులు, ఉపాధ్యాయులందరూ ఓటింగ్‌లో పాల్గొని వారి వారి ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అవుకు మండల జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో నమ్మకంతో అభ్యర్థులను నిలబెట్టడం జరిగిందని వారికి బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ మైనార్టీ నాయకుడు అత్తార్ జాహీద్ హుస్సేన్ మాట్లాడుతూ టీడీపీ కుళ్లు, కుతంత్రాలతో నిండి ఉందని వారికి ఈ ఎన్నికలు ఒక చెంపపెట్టులాంటిందని ఆయన అన్నారు. కాబట్టి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్‌రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్ననకు కానుకగా ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు కాటసాని ఓబుళరెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, జిల్లా వైసీపీ యువజన సంఘం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, ఉమ్మడి జిల్లాల మండల పరిషత్ సభ్యుల సంఘం అధ్యక్షులు గోపవరం గోపాల్‌రెడ్డి, కోవెలకుంట్ల మాజీ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బి.వి.నాగార్జునరెడ్డి, వైసీపీ మైనార్టీ నాయకులు అత్తార్ జాహీద్ హుస్సేన్, కోవెలకుంట్ల పట్టణ ఉపసర్పంచ్ జి.సి.ఆర్.సూర్యనారాయణరెడ్డి, బనగానపల్లె మండల ఎంపిపి మానసవీణ, బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల మండలాలకు చెందిన జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు లేకపోతే దేశాభివృద్ధి కుంటుపాటు

### - మహిళల రక్షణ కోసం ప్రభుత్వం దిశయాప్
### - ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



సమావేశంలో పాల్గొన్న కళ్యాణి రఘువీర్‌రెడ్డి, విజయరాణి సెంధిల్ కుమార్

**నంద్యాల క్రైం, మార్చి 5, ప్రభాతవార్త:** సమాజంలో మహిళలు లేకపోతే దేశాభివృద్ధి కుంటుపడుతుందని పురుషులతో సమానంగా మహిళలు కూడ ఆర్థికరంగంలో ముందంజలో ఉన్నారని కర్నూలు డిఐజి సతీమణి విజయరాణి సెథిల్‌కుమార్ కె కళ్యాణి రఘువీర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శాంతిరాం ఆసుపత్రిలో మహిళలతో కలిసి మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా 300 మంది మహిళా కుటుంబ సభ్యులకు ఆసుపత్రి వారి సహకారంతో జనరల్ చెకప్, కంప్లీట్ బ్లడ్ పిక్చర్ ర్యాండమ్, క్రియాటిన్ ఎక్స్‌రే, ఈసిజి, ఈఎస్‌జి స్కాన్ బెస్ట్ స్కాన్, గైనిక్ ప్రాబులమ్, ఈఎన్‌టి, అర్థో మొదలైన పరీక్షలను రూ.1.50 లక్షల ఖర్చుతో శస్త్రచికిత్సలు చేయించారు. శాంతిరాం ఆసుపత్రి వారు బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన విజయరాణి సెంథిల్‌కుమార్, కె కళ్యాణి రఘువీర్‌రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ అమెరికాలో 1908లో కార్మిక ఉద్యమంలో 15 వేల మంది మహిళలు పాల్గొని తమ హక్కుల కోసం డిమాండ్ చేశారన్నారు. న్యూయార్కు వీధుల్లోకి ఒక్కసారిగా వచ్చారని తెలిపారు. పనిగంటలు తగ్గించి వేతనాలు పెంచాలని వారి ఉద్యమ డిమాండ్. అంతేకాకుండా మహిళలకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారనా న్రు. డిమాండ్లు నేరవేరేవరకు ఉద్యమాన్ని కొనసాగించారు. దీంతో అప్పటి ప్రభుత్వం వారి కష్టాలు దృష్టిలో వుంచుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకుందన్నారు. 1909లో సోషలిస్టు పార్టీ అఫ్ అమెరికా మహిళా దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రకటించిందని గుర్తుచేశారు. దేశంలో పురుషులతో మహిళలకు సమాన గౌరవం లభించలేదన్నారు. కొన్ని దేశాల్లో మహిళలు కుటుంబం అనే నాలుగు గోడలమధ్యనే నలిగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు చాల దేశాల్లో క్రీడా, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత కల్పించిందని రక్షణమంత్రిశాఖ సైనిక రంగాల్లో ప్రొత్సహించడానికి సహాయ సహకారాలు చేస్తున్నాయన్నారు. ప్రతిరంగంలో మహిళ భాగస్వామ్యాన్ని ప్రొత్సహించడానికి హక్కుల అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతియేట జరుపుకుంటున్నామన్నారు. మహిళల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దిశయాప్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతిమహిళ దిశయాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. దిశయాప్ చేసుకోవడం వల్ల మన వద్ద రక్షనభటుడు ఉన్నాడనే ధీమా ఏపీ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. కార్యక్రమంలో శాంతిరాం ఆసుపత్రి డాక్టర్లు హర్షిత, లిఖీత, వైద్యురాలు అరిఫాభాను, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచనలేకుండా కృషిచేస్తా

### - నంద్యాల జిల్లా ఎస్సీఎస్ అధ్యక్షుడు వెంకటరమణ



**పగిడ్యాల, మార్చి 5, ప్రభాతవార్త :** వైఎస్‌అర్ పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచనలేకుండా నిరంతరం కృషిచేస్తాననీ నంద్యాల జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు సగినేల వెంకటరమణ అన్నారు. పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో అదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సగినేల వెంకటరమణ మాట్లాడుతూ వైకాపా స్థాపించననాటి నుంచి సామాన్య కార్యకర్తగా జగన్మోహన్‌రెడ్డి అభిమానిగా పనిచేస్తూ వచ్చాననీ, సామాన్యకార్యకర్తను గుర్తించి తనకు నంద్యాల జిల్లా ఎస్సీఎస్ అధ్యక్షుడుగా రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అశిస్సులతో ఎంఎల్ఏ తొగురు సహకారంతో జిల్లా అధ్యక్షుడుగా నియమించారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడతానన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి అన్నివర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చరిత్రను సృష్టించారన్నారు. విద్యార్థులకు, మహిళలకు వృద్దులకు వంటిరిమహిళలకు రైతులకు రాష్ట్రంలోని బడుగుబలహీనవర్గాల అర్థికజీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఎంతో సిఎం నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. సామాజిక న్యాయం చెప్పడేమకాకుండా అన్నివర్గాల వారికి రాజకీయలోకాకుండా పదవుల్లో కూడాను ప్రాధాన్యత ఇచ్చించి సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు. భారతదేశ చరిత్రలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. రాష్ట్రరాజకీయాలలో ఒక చరిత్రను సృష్టించి దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును తనయుడిగా సార్థకం చేసుకున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా నవరత్నాలు మెనిఫేస్టోలో పెట్టి వాటిని అధికారంలోకి వచ్చిన వెంటనే 98శాతం ఇచ్చిన మాటప్రకారం అమలుచేసిన సిఎం రాష్ట్ర ప్రజలహృదయాల్లో నిలిచిపోయారన్నారు. రాష్ట్రప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టి అమలు చేసి పథకాలను అర్హులైన వారందరికీ అందజేస్తున్నారనీ, ఇంకా మిగిలిపోయిన అర్హులందరికీ అందేవిధంగా పాటుపడతానన్నారు. తమపై ఎంతో నమ్మకంతో జిల్లా ఎస్సీఎస్ అధ్యక్షుడిగా నియమించినందున వారి నమ్మకాని వమ్ముచేకుండా అంకితభావంతో పార్టీశ్రేయస్సు కోసం పాటుపడతాననీ సగినేల వెంకటరమణ అన్నారు. వైకాపా నాయకులు డాక్టర్ రాజు మాట్లాడుతూ పగిడ్యాల మండలంలోని ప్రాతకోటకు చెందిన సామాన్యకార్యకర్తకు జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడుగా పగిడ్యాల మండలానికి చెందిన సగినేల వెంకటరమణను నియమించడం హర్షనీయమన్నారు. కష్టపడేవారికి ఎప్పటికైనా గుర్తింపు వుంటుందనీ, సిఎం జగన్మోహన్‌రెడ్డి, ఎంఎల్ఏ తొగురు అర్థర్ గురించి జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడిగా నియమించడం అందకు నిదర్శనం సగినేల వెంకటరమణ డాక్టర్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అంబటి రామసుబ్బారెడ్డి, మైనార్టీనాయకులు మసీదుల సుభాన్, బిసీనాయకులు తెలుగు వెంకటేశ్వర్లు, కదిరి సుబ్బన్న, పల్లె రాముడు బక్కన్న, రామకృష్ణ, శ్రీను అచ్చుగట్ల కుమార్, రామకృష్ణనాయుడు, పల్లె రమణ, తెలుగు అంకన్న, అదితరులు పాల్గొన్నారు.

## శాసన మండలిలో సీమ గళాన్ని వినిపించే నాయకున్ని ఎన్నుకోండి

### - ప్రలోభాలకు లొంగకండి - మాజీ ఎమ్మెల్యే భూమా



**నంద్యాల, మార్చి 5, ప్రభాతవార్త:** ఈనెల 13వ తేదిన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వంపై వున్న వ్యతిరేకతతో అందరు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించి శాసన మండలిలో సీమ గళాన్ని వినిపించాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానం దరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రముఖ హాస్పటల్స్‌లోని సిబ్బందిని, డాక్టర్లను ఓట్లు వేయాలని అభ్యర్థించారు. నూర్‌బాష సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.బాబన్, సెవెన్‌హిల్స్ ఆసుపత్రి అధినేత డా.మారుతీకుమార్, శిరివెళ్ళ మసీదు కమిటీ అధ్యక్షులు ఉస్మాన్‌తో కలిసి ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని జాబ్ క్యాలెండర్‌ను ప్రతియేడాది ప్రకటించి ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మాట నీటిమూటలయ్యాయని పేర్కొన్నారు. మాటతప్పి, మడమతిప్పిన ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టభద్రుల ఓట్లను అడిగే అర్హత లేదని పేర్కొన్నారు. సీమ గళాన్ని, సమస్యలను శాసన మండలిలో వినిపించాలంటే పశ్చిమ రాయలసీమ టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ప్రధానమని వైసీపీ పార్టీకి కనువిప్పుకలుగుతుందని పేర్కొన్నారు. చలపతి, నబిరసూల్, రవి, సునీల్‌తో పాటు పలువురు టిడిపి అభ్యర్థులు పాల్గొన్నారు.

## టీచర్ల వర్గం అంటే మేధావి వర్గం....

### - తాటాకు చప్పళ్ళకు బెదరరు..
### - టీచర్ల ఎమ్మెల్సీ అభ్యర్థి జివి నారాయణరెడ్డి



**నంద్యాల విద్య, మార్చి 5, ప్రభాతవార్త:** జిల్లాలోని ఉపాధ్యాయులు ఏవరు భయాం దోళనకు గురికావాల్సిన అవసరం లేదని టీచర్ల వర్గం అంటే మేధావి వర్గమని తాటాకు చప్పుళ్ళకు, ఊడత ఊపులకు భయపడే వర్గం కాదని పశ్చిమ రాయలసీమ టీచర్ల ఎమ్మెల్సీ అభ్యర్థి జివి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో సరైన విద్యాప్రమాణాలు, పర్యవేక్షణ లేదని చిన్న చిన్న విషయాలకు పాఠశాల ఉపాధ్యాయులకు మెమోలు, షోకాజ్ నోటీసులు, సస్పెన్షన్లకు గురిచేస్తుమానసిక అందోళనకు గురిచేయడం మంచిదికాదన్నారు. జబ్బు ఒకటైతే మందు మరొకటి అన్నచందంగా ఉందని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయుల సంఘం పూర్వపు రాష్ట్రశాఖ అధ్యక్షుడిగా వ్యవహరించిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జివి నారాయణరెడ్డి అవేదన వెలిబుచ్చారు. ప్రతి 50 పాఠశాలలకు ఉప విద్యాశాఖాధికారి ఉండాలి. ప్రస్తుతం 250 ఉన్నత పాఠశాలలకు ఒక ఉప విద్యాధికారి విధులు నిర్వహించడం పనిభారం వత్తిడితో పర్యవేక్షణ ఎలా జరుగుతుంది అంటూ ప్రశ్నించారు. ఇటీవల ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఉపాధ్యాయులు గుండెపోటుతో మరణించారని ఇటీవల మధ్యకాలంలో కొందరు ఉపాధ్యాయులు మరణించిన తీరు వారి కుటుంబాల అదోళన చుస్తుంటే బాధకరం అన్నారు. ఉన్నత పాఠశాలల విద్యా ప్రమాణాల పెంపుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఉప విద్యాశాఖాధికారిని సీనియర్ ప్రధానోపాధ్యాయుల నుంచి నియమించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న అసంబంధమైన నిర్ణయాల ఫలితంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులకు బోధనేతర పనులకు ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తోందని అరోపించారు. ఉపాధ్యాయులు మేధావి వర్గానికి చెందినవారని ప్రభుత్వం తరుపున కొంతమంది ప్రలోభపెట్టి ఇచ్చే నజరానాలకు లొంగరని ఆయన పేర్కొన్నారు. నీతి నిజాయితీకి నిలువుట్టద్దాలుగా ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని వారి మనోభావాలు దెబ్బతింటే ప్రభుత్వానికి ఇబ్బంది పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పిఆర్సీ బకాయిలు, డిఏ బకాయిలు, పిఎఫ్‌లు తదితర ఆర్థిక ప్రయోజనాల వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీగా ఎన్నికైతే ఉపాధ్యాయులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు శాసన మండలిలో రాయలసీమ గళాన్ని వినిపించి సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని పేర్కొన్నారు. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో పాటు 30 సంఘాల మద్దతుతో ఎన్నికల్లో పోటీచేస్తున్నానని అందరి సహకారంతో గెలుపుకు దగ్గరలో ఉన్నానని అందరు సహకరించి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని ఆయన కోరారు.

## బిల్లులు లేని ల్యాప్‌టాప్‌లు స్వాధీనం

### -సెల్‌ఫోన్‌ల స్క్రీన్‌లు పట్టివేత -వీటి విలువ సుమారు రూ.2.5 లక్షలు
### - సేల్స్ ట్యాక్స్ అధికారులకు అప్పగింత

**మాధవరం(మంత్రాలయం), మార్చి 5, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని దిబ్బనదొడ్డి గ్రామంలో ముగ్గురు వ్యక్తుల వద్దనుండి ఎటువంటి ప్రభుత్వ బిల్లులు లేని ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్‌ల స్క్రీన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు ఆదివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు తమిళనాడు రాష్ట్రం, చెన్నై పట్టణానికి చెందిన ఇబ్రహీం షాహీద్ ఇమాం, మహారాష్ట్ర, ముంబై పట్టణానికి చెందిన ఫరాజ్ మహ్మద్, మహ్మద్ జావెద్ అన్సారీ అనే ముగ్గురు వ్యక్తులు గ్రామంలోని వీరారెడ్డి అనే రైతుపొలంలో ఉండగా రైతు మాధవరం ఎస్ఐకు సమాచారం అందించారు. ఎస్ఐ తమ సిబ్బందితో వెళ్ళి ముగ్గురిని పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. వీరిక విచారించగా వీరివద్దనుండి



తొమ్మిది ల్యాప్‌టాప్‌లు, 66 బాక్సుల సెల్‌ఫోన్‌ల స్క్రీన్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.2.50 లక్షలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. ఈ మొత్తం సామాగ్రిని ఆదోని సేల్స్ ట్యాక్స్ అసిస్టెంట్ కమీషనర్‌కు అప్పగించినట్లు వెల్లడించారు. వీరివెంట సిబ్బంది వీరాంజినేయులు, మోహన్, వీరేష్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్ట్ పై దాడిచేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి



**బనగానపల్లె, మార్చి5, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలోని విశాలాంధ్ర దినపత్రిక విలేకరి సతీష్‌కుమార్ పై దాడిచేసిన నిందితుడు బలరామ్‌ను వెంటనే అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని ఏపీయుడబ్ల్యుజే యూనియన్ ఆధ్వర్యంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్‌లు శనివారం బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయం వద్ద డోన్ ఆర్‌డీవో వెంకటరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యల పై వార్తలు రాస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్ట్‌ల పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. విధి నిర్వహణలో భాగంగా అక్రమంగా ఇసుక తరలింపునకు సంబంధించిన న్యూస్ కవరేజ్‌కు వెళ్లిన సతీష్ కుమార్ పై అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరులు బలరామ్ దాడి చేయడం అమానవీయమన్నారు. దాడిచేసిన వారి పై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతకుముందు వారు స్థానిక పెట్రోల్‌బంకు కూడలి నుండి ర్యాలీగా వచ్చి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యుజే బనగానపల్లెశాఖ కార్యనిర్వాహక సభ్యులు రామదాస్‌రెడ్డి(వార్తఆర్‌సీఇన్‌చార్జ్), మదార్(99టీవీ), హరికృష్ణారెడ్డి(విశాలాంధ్ర), యు.రాజశేఖర్(గ్రామీణవార్త), సుబ్బయ్య(వార్తరూరల్), రఘురామిరెడ్డి(ఆంధ్రప్రభ రూరల్), వెంకటరాముడు(ఈనాడు), వెంకటేశ్వర్లు(ఆంధ్రజ్యోతి), మదన్(మదన్ న్యూస్‌ఛానల్), పాషావలి(స్వతంత్ర), మధు(నేనుసైతం), ఓబులేసు(6టీవీ), గురప్ప(మహాటీవీ), సయ్యద్(టీవీ55), శ్రీకాంత్(టీవీ10), కిరణ్(నవనంది), బాషా(పల్లెవెలుగు), బాషా(పీఎం9), జానకిరామ్(కిసాన్ మీడియా), వెంకట్రామిరెడ్డి మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## నేడు పోలకల్‌లో మహారథోత్సవం



**సిబెళగల్, మార్చి5, ప్రభాతవార్త:** సిబెళగల్ మండలంలోని పోలకల్ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ చెన్నసోమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం మహారథోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ పెద్దలు తెలిపారు. స్వామివారి ఉత్సవాలలో భాగంగా గ్రామంలో గత ఐదు రోజులుగా పుష్పరథం, ప్రభోత్సవాలు నిర్వహించిన పెద్దలు సోమవారం నుంచి మహారథోత్సవానికి ఆలయం రథను సిద్దం చేశారు. రాత్రి ప్రత్యేక పూజలు అనంతరం తెల్లవారితే మంగళవారం తెల్లవారుజామున 4.30గంటలకు స్వామివారి ఉత్సవమూర్తులను రథం పై ఉంచి ఘనంగా ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. భక్తులు ఉత్సవాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రుల కావాలని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకై గుండం శేషిరెడ్డి ప్రచారం



**బనగానపల్లె, మార్చి5, ప్రభాతవార్త:** రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి ఆ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల తరుపున పలుకూరులో ఆదివారం విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిల గెలుపు కోసం గుండం శేషిరెడ్డి పట్టభద్రులు, ఉపాధ్యాయులను కలిసి తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. పట్టభద్రులైన ఓటర్లు వైసీపీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 13వ తేదిన జరగనున్నాయని గుండం శేషిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సచివాలయ కన్వీనర్ వడ్డె వెంకటేష్, సురేష్, పంచాయతీ ఉపసర్పంచ్ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నన్నూరులో హజ్రత్ సయ్యద్‌జర్‌జరీషా ఖాద్రి ఉరుసు



**ఓర్వకల్, మార్చి05, ప్రభాతవార్త ;** మండలంలోని నన్నూరు గ్రామంలో హజ్రత్ సయ్యద్‌జర్‌జరీషా ఖాద్రి ఉరుసు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి తాత వారికి ప్రత్యేక ఫాతేహాల్ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో దర్గాకు చేరుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో దర్గా ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులకు మంచినీరు, వసతి సౌకర్యాలను దర్గా నిర్వాహకులు కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.